# మరో ఉదయం

మార్పు కోసం...

TELUGU DAILY & NEWS CHANNEL



విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి కేంద్రాలుగా నడుపబడుతున్న

మరో ఉదయం

(అక్రిడేషన్ కలిగి ఉన్న) తెలుగు దినపత్రికకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి

సెల్:9154842842



ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ / సంపుటి :5 సంచిక 220 01 గురువారం, ఫిబ్రవరి 2024 పేజీలు: 4/వెల


## నేడు ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం

### స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ కార్యక్రమం

హైదరాబాద్,జనవరి31(మరో ఉదయం):



బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభకు చేరుకోనున్నారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కేసీఆర్ పూజలు చేయనున్నారు. అనంతరం సభాపతి గడ్డం ప్రసాద్ సమక్షంలో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. తుంటికి ఆపరేషన్ కావడంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గత కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల కర్ర సాయంతో నడవగలుగుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించారు. కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాది నవంబర్ లో ఎన్నికలు జరిగి, డిసెంబర్ లో ఫలితాలు వెలువడ్డాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేశారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్ది రోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స చేశారు. కొద్దిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ తరువాత డిశ్చార్జ్ అయ్యారు. నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రమాణస్వీకారానికి నేటి మధ్యాహ్నం ముహూర్తం ఖరారు చేశారు.

## స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారికి సీఎం అండ

- ఆమె వ్యాపారానికి అడ్డంకులు వద్దని ఆదేశం
- అక్కడే వ్యాపారాం నిర్వహించుకునేలా సూచన
- ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్న రేవంత్

హైదరాబాద్,జనవరి31(మరో ఉదయం):



చిరు వ్యాపారి కుమారి ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలన్న అధికారుల నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫుడ్ స్టాల్ స్థల మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ, ఎంఏయూడీ అధికారులకు రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. కుమారి మొన్నటివరకు వ్యాపారం చేసుకున్న స్థానంలోనే తన వ్యాపారాన్ని తిరిగి కొనసాగించుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలనలో సామాన్యులకి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. త్వరలోనే ఆమె స్టాల్‌ను సందర్శిస్తామని సైతం రేవంత్ తెలిపారు. హైదరాబాద్ స్ట్రీట్ ఫుడ్ అనగానే ఇటీవలి కాలంలో కుమారి పేరు బాగా వినిపిస్తోంది. ఆమె కొన్నేళ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ ఇటీవలి కాలంలో కొందరు యూట్యూబ్ ఛానల్స్ వాళ్లు బ్లాగ్స్ చేయడంతో ఆమె వీడియోలు బాగా వైరల్ అయిపోయాయి. దీంతో ఆమె ఓవర్ నైట్‌లో యూట్యూబ్ స్టార్ అయిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట అయితే కుమారి ఫుడ్ ట్రక్ వద్ద విపరీతమైన రద్దీ ఉంటోంది. తాజాగా ఆ ఏరియాలో ఆమె ఫుడ్ స్టాల్ కారణంగా విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. దీంతో ఆమె ఫుడ్ ట్రక్‌ను ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. ఆమె పోలీసులను ఫుడ్ వేస్ట్ అవుతుందని వేడుకోవడంతో వదిలేశారు. కాగా.. గత రాత్రి ఆ ఏరియాలో ఫుడ్ కోసం వేసి టెంట్లన్నింటినీ పోలీసులు తొలగించారు. ఫుడ్ స్టాల్ స్థలాన్ని మార్చాలని అధికారులు ఆదేశించారు. ఈ విషయాలన్నీ సీఎం రేవంత్ దృష్టికి వెళ్లడంతో ఆయన ఫుడ్ స్టాల్ స్థల మార్పిడి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయిన కుమారి ఆంటీ హోటల్ రాజకీయంగా కూడా దుమారం రేపింది. కారణం ఏదైనా సరే ఆమె హోటల్‌ను పోలీసులు తీసేయడం వివాదమైంది. రేవంత్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందించాల్సి వచ్చింది. కుమారి అంటీ హోటల్ అక్కడే కొనసాగించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు రక్షణ ఉంటుందని... స్వయం ఉపాధితో బతికే వారికి అండగా ఉంటామన్నారు. కుమారి అంటీ హోటల్ నిర్వహించకునే విధంగా ట్రాఫిక్ పోలీసులు అనుమతి ఇవ్వాలని డీజీపీని ఆదేశించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీపీఆర్వో అయోధ్యరెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు పెట్టారు. ఆవిడ విక్రయించే వంటకాలు రుచికరంగా ఉండటంతో కుర్రకారు అక్కడ తినేందుకు క్యూ కడతారు. వారు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కు చేస్తుండటంతో రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు ఆటంకం కలుగుతోంది. దీంతో కుమారి ఆంటీపై పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డుపై అమ్మడానికి వీల్లేదంటూ ట్రాఫిక్ పోలీసులు ఆమెను హెచ్చరించారు. దీంతో కుమారీ ఆంటీ తాను నమ్ముకున్న సోషల్ మీడియానే మరొకసారి ఆశ్రయించారు. తనకు న్యాయం చేయాలంటూ వీడియోలు పోస్ట్ చేశారు.

## సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం

**వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం**

- గడచిన పదేళ్లలో ఎన్నో మైలురాళ్లు చేరుకున్నాం
- ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలు
- నారీశక్తి వందన్ అధినియం బిల్లును ఆమోదించాం
- తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం
- ఆసియా క్రీడల్లో అద్భుత ఫలితాలు సాధించిన క్రీడాకారులు
- తెలంగాణలో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేశాం
- 5జి నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్నాం
- ఉభయసభలను ఉద్దేశించిన ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ,జనవరి31(మరో ఉదయం):

మిగతా 2 లో

## పాతపద్ధతినే కొనసాగిస్తున్నాం

- కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకనే పూర్తిస్థాయి బడ్జెట్
- అభివృద్ధి చెందుతున్న దేశానికి అనుగుణంగా బడ్జెట్
- మీడియా సమావేశంలో వెల్లడించిన ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,జనవరి31(మరో ఉదయం):

కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బ్జడెట్ ను ప్రవేశపెడతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతుండటం, ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈసారి మధ్యంతర బడ్జెట్ సమర్పణ ఉంటుంది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. బడ్జెట్‌కు ముందు రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టాల్సిన ఎకనామిక్ సర్వేను ఈసారి ఎన్నికల సంవత్సరం కావడంతో సభలో ప్రవేశపెట్టడం లేదు. బుధవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం చేయడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. తాత్కాలిక బడ్జెట్లో ప్రధానంగా మహిళా రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదు సాయాన్ని కేంద్రం రెట్టింపు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల అనంతరం ఏ క్షణమైనా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే వీలుంది.బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. పద్దు ఎలా ఉండబోతోందో వెల్లడించారు. భారత్ రోజురోజుకీ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని, ఈ మధ్యంతర బడ్జెట్ అందుకు తగ్గట్టుగానే ఉంటుందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయిబడ్జెట్‌ని ప్రవేశపెట్టే సంప్రదాయాన్నీ తాము అనుసరిస్తామని వివరించారు. 'కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక పూర్తి స్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెడతారు. మేమూ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. దేశానికి కొత్త దిశానిర్దేశర చేసే విధంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ పద్దుని తయారు చేశారు. రోజురోజుకీ భారత్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని బలంగా విశ్వసిస్తున్నాను. సమ్మిళిత అభివృద్ధి కనిపిస్తోంది. ప్రజల ఆశీర్వాదాలతో ఇది కచ్చితంగా కొనసాగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇదే సమయంలో నారీశక్తి గురించి ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కావడం..నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి గొప్ప ఉదాహరణ అని అన్నారు. 'తొలిసారి కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌లో బ్జడెట్ సమావేశాలు జరుగుతున్నాయి. నారీశక్తికి ఈ సమావేశాలు అద్దం పట్టనున్నాయి. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే పరేడ్‌లోనే ఇది కనిపించింది. నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా బ్జడెట్ ప్రవేశపెట్టడం నారీశక్తికి మరో సాక్ష్యమని అన్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సభలో గందరగోళం సృష్టించిన ఎంపీలు ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని మండి పడ్డారు. 'గత పార్లమెంట్ సమావేశాల్లో కొందరు ప్రతిపక్ష ఎంపీలు సభలో గందరగోళం సృష్టించారు. సభ సజావుగా సాగకుండా అడ్డుకున్నారు. అలాంటి వాళ్లంతా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అలాంటి వాళ్లను ప్రజలు ఏ మాత్రం గుర్తు పెట్టుకోరు. ఈ సమావేశాలు సజావుగా సాగాలని కోరుకుంటున్నానని అన్నారు.

## రాహుల్ యాత్రపై దుండగుడి దాడి

- రాయి దాడిలో కారు అద్దాలు ధ్వంసం
- సురక్షితంగా బయటపడ్డ రాహుల్
- బెంగాల్ మాల్దాలో ఘటన జరిగినట్లు వెల్లడి

కోల్‌కతా,జనవరి31(మరో ఉదయం):



పశ్చిమబెంగాల్‌లో లోని మాల్దాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కారుపై దుండగులు రాళ్లతో దాడి చేశారు. దాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో అక్కడ ఉద్రిక్త నెలకొంది. అక్కడున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా భయాదోళనకు గురయ్యారు. దాడి నుంచి రాహుల్ గాంధీ సురక్షితంగా బయటపడ్డారు. దాడి తర్వాత రాహుల్ కారు దిగి బస్సులో కూర్చున్నారు. మాల్దా జిల్లాలోని హరిశ్చంద్రపుర్ లో రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై దాడి జరిగిందని బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధీర్ రంజన్ చౌదరి తెలిపారు. ఇలాంటి దాడులు సరికాదన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టినప్పటి నుంచి నిత్యం ఆటంకాలు సృష్టిస్తున్నారు దుండగులు. ఇటీవల మణిపూర్ లో రాహుల్ యాత్రను అడ్డుకున్న సంగతి తెలిసిందే.. తాజా గా పశ్చిమ బెంగాల్లో రాహుల్ ను అడ్డుకోవడం కూడా రాజకీయ కుట్రలో భాగమేనని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర కాన్వాయ్‌పై బెంగాల్, బీహార్ సరిహద్దులో దాడి జరిగింది. బెంగాల్‌లోని మాల్దాలో ఈ ఘటన చోటుచేసుకోగా.. గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో రాయి విసరడంతో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ విషయాన్ని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. ఘటన నేపథ్యంలో మాల్దాలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను కొందరు టార్గెట్ చేశారని అక్కడి నేతలు పేర్కొన్నారు. ఈ దాడి ఘటన వెనుక అధికార పార్టీకి సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. మరోవైపు తృణమూల్ ప్రభుత్వం ఈ యాత్రకు సహకరించడం లేదని కాంగ్రెస్ ఆరోపించింది. ముర్షిదాబాద్ జిల్లాలోకి అడుగుపెట్టిన తర్వాత రాహుల్ బస చేయాల్సిన స్టేడియానికి కూడా అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ తెలిపింది. ఇది కుట్రలో భాగంగానే జరిగిందని ఆరోపించింది.

## ఎపిలో మెగా డిఎస్సీకి కేబినేట్ ఆమోదం

- 6100 పోస్టులతో డీఎస్సీ నిర్వహణ
- అటవీశాఖలో 689 పోస్టుల భర్తీ
- వైఎస్ఆర్ చేయూత
- నాల్గో విడత నిధుల ఆమోదం

అమరావతి,జనవరి31(మరో ఉదయం):

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## ప్రజాసమస్యలే ఎజెండా కావాలి !

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. గురువారం అంటే ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్రభుత్వంలో చివరిది అంటే...మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్నారు. ఇదంతా షరా మామూలుగా జరిగే వ్యవహారమే. ఇందులో అద్భుతాలకు తావులేదు. కాబట్టి ప్రతిపక్షాలు గతానుభవాలను దృష్టి పెట్టుకుని పార్లమెంటులో వ్యూహాత్మకంగా నడచుకోవాలి. సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. ఇవే చివరి సమావేశాలు కనుక..ఏయే అంశాలను చర్చించగలరో బిఎసిలో నిర్ణయిస్తారు. ఎన్నిరోజులు సమావేశాలు సాగుతాయో తెలుస్తుంది. అందువల్ల పార్లమెంట్ పరిధిలోనే చర్చించడం అన్న విద్యను విపక్షాలు అలవాటు చేసుకోవాలి. గందరగోళం సృష్టించడం, వాయిదాలు పడేలా చేయడం అన్నది అధికార పార్టీకే కలసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే పదేళ్ల మోడీ పాలనలో ఏం అద్భుతాలు జరిగాయ న్నదే ఈ యేడు ప్రజలముందున్న ప్రధాన చర్చగా చూడాలి. ఇక దేశ రాజకీయాలను చూస్తే మోడీ తిరుగు లేని నేతగా ఎదిగారు. అటు దేశంలోనూ..ఇటు బిజెపిలోనూ ఆయనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. కాంగ్రెస్‌తో జతకట్టి మోడీని ఢీకొంటామని సంచి భుజాన సంచీ వేసుకుని బయలుదేరిన నితీశ్ కుమార్ కూడా చాపచుట్టేశాడు. ఈ క్రమంలో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. అధికార సాధనే లక్ష్యంగా రాజకీయ పక్షాలు ప్రాధాన్యమిస్తున్నాయని నితీశ్ కుమార్ నిరూపించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ఇండియా' కూటమికి చెందిన దాదాపు 150 ఎంపీలను బహిష్కరించిన తరవాత ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో విపక్షాలు ప్రజా సమస్యల చర్చించడం ద్వారా తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి. బరితెగించి గొడవ చేయడం ద్వారా సాధించేదేమీ లేదని గత సమావేశాల్లో నిరూపించు కున్నారు. ప్రజల పక్షాన సమస్యలను శాంతియుతంగా చర్చ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. అయోధ్యలో శ్రీరాముడికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో దేశమంతా రామనామజపంతో పాటు మోడీ జపం మార్మోగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి, మూడోసారి అధికారంలోకి ఎలా రావాలన్న విషయంపైనే కసరత్తు చేస్తున్నారు. అయోధ్యను బహిష్కరించడం ద్వారా విపక్షాలు ప్రజల్లో ఆదరణ కోల్పోయాయి. అయోధ్య అన్నది ప్రజల సెంటిమెంటుతో కూడుకున్న విషయం గా చూడాలి. అయోధ్యను బహిష్కరించడం ద్వారా మోడీ ప్రతిష్ట పెరిగిందే తప్ప తగ్గలేదు. దాదాపు ఐదు శతాబ్దాల సమస్యకు అదీ భారతీయుల సెంటిమెంటుతో ముడిపడివున్న సమస్యను చులకన చేయడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలో భారీతయుల దృష్టిలో చులకన అయ్యారు. దీనికితోడు వరుసగా చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు కూడా ప్రజల్లో ఏహ్యాభావాన్ని కలిగించాయి. రాముడి ప్రాణప్రతిష్ఠ మూలంగా ఏర్పడిన భావోద్వేగాలు అంతా ఇంతా కాదు. అయితే రాజకీయంగా దూసుకుపోతున్న మోడీ కేవలం సెంటిమెంటునే నమ్ముకోలేదు. ఎన్నికల్లో గెలవడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాల ఐక్యతను దెబ్బగొట్టడంతో పాటు వాటిని కకావికలం చేయడంపైనే ప్రధాన దృష్టి సారించారు. గత కొద్ది రోజులుగా సంభవిస్తున్న పరిణామాలను బట్టి చూస్తే మోడీ వ్యూహం ఏమిటో అర్థమవుతుంది. గతంలో బిజెపి అనుసరించిన వ్యూహాలకు మోడీ, అమిత్ షాల గుప్పిట్లో ఉన్న బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలకు తేడా గమనించాలి. వరుసగా మూడోసారి కూడా అధికారం లక్ష్యంగా వారి వ్యూహాలు ఉంటున్నాయి.

మూడు ఉత్తరాది రాష్టాల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంతో విపక్షాల్లో అయోమయం ఏర్పడింది. నితీశ్ కుమార్ వెనకడుగు వేయడానికి ఇదే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. బిహార్ నేత కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం, నితీశ్‌ను ఎన్డీఏలో చేర్చుకోవడం

వ్యూహాత్మకంగా జరిగింది. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయం తర్వాత మోదీ దూకుడుగా వ్యవహరించి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీలందర్నీ గెంటేసి కీలకమైన బిల్లులను ఇష్టారాజ్యంగా ఆమోదించుకున్నారు. అయినా విపక్షాలు ఏమీ చేయలేకపోయారు. రాహుల్ పాదయాత్రతో ప్రజల్లో బాగా ఇమేజ్ సంపాదించానని సంతోషపడుతున్నారే తప్ప ప్రజల్లో ఉన్న సమస్యలపై చర్చించడం లేదు. తమ పదేళ్ల హయాంలో ఏమేం పనులు చేయలేక పోయామో.. మోడీ పాలనలో ఉన్న సమస్యలేమిటో నిజాయితీగా చర్చించడం లేదు. ఇకపోతే ఇండియా కూటమి నేతలు వివిధ అంశాలపై ప్రజలకు స్పష్టమైన నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి. పార్లమెంట్ చివరి సమావేశాలు జరుగుతున్న సమయంలో విపక్షాలు ఐక్యతతో ప్రజల సమస్యలను ఏకరువు పెట్టగలగాలి. ప్రజలకు విశ్వాసం కలిగించగలగాలి. పార్లమెంటులో సమస్యలపై చర్చ చేయగలగాలి. సభను స్తంభింప చ ఏయడం అన్నది పాతపద్దతి. సంయమనంతో పార్లమెంట్ పద్దతుల్లో చర్చలకు దిగాలి. సమస్య ఏదైనా చర్చ జరిగేలా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. మోడీని లక్ష్యంగా విమర్శలు చేయకుండా మోడీ అనుసరిస్తున్న విధానాలను చర్చ జరిగే కార్యక్రమాలకు పదను పెట్టాలి. అప్పుడే కొంతయినా కదలిక వస్తుంది. కేవలం మోడీని, మతాన్ని తిట్టిపోస్తే ఇంకెంతోకాలం ఈ దేశ ప్రజలు విపక్షాలను నమ్మకపోవచ్చు. అలాగని మోడీని నిలువరించలేమని భావించి ముందుకు సాగడం కూడా కష్టమే. ప్రజాస్వామ్యంలో ప్రజలు కూడా విజ్ఞతను ప్రదర్శిస్తారు. వారి మనసులు గెల్చుకునే అద్భుతాలు చేయగలమన్న నమ్మకం కలిగించిన వారిని ఆదరిస్తారు.

మొదటిపేజీ తరువాయి

# సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో స్వీకరించాం


వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు.పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. తెలంగాణలో సమ్మక్క - సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ - 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం' అని ముర్మ తన ప్రసంగంలో ప్రస్తావించారు. 'దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తితో ముందుకెళు _న్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హఠావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా - ఉక్రెయిన్, ఇజ్రాయెల్ - పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళ్లు సాధించిన విజయాలను ద్రౌపది ముర్మ గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. 2018 ఆసియా క్రీడల్లో 8వ స్థానంలో నిలిచిన భారత్ గతేడాది క్రీడల్లో నాలుగవ స్థానంలో నిలిందని గుర్తుచేశారు. పతకాల పట్టికలో చైనా, జపాన్, దక్షిణ కొరియా తర్వాతి స్థానంలో ఇండియా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత్ విజయాలతో నిండిందని, అనేక విజయాలు ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొట్టమొదటి దేశంగా నిలిచిందన్నారు. జీ20 సమ్మిట్‌ను భారత్ విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు. ఆసియా గేమ్స్‌లో 100కు పైగా పతకాలు, అటల్ టన్నెల్ ప్రారంభంతో పాటు పలు విజయాలను ఆమె పేర్కొన్నారు.

## గ్రామ పెద్దల సమక్షంలో ప్రేమ పెళ్లి

### సంపత్ కుమార్ సుష్మిత పెళ్లి

**షాబాద్ మరో ఉదయం న్యూస్ :లి**

షాబాద్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన అబ్బాయి సంపత్ కుమార్ చేవెళ్ల మండల్ అల్లాడ గ్రామానికి అమ్మాయి సుష్మిత ఇద్దరు గత కొన్ని రాజులుగా ప్రేమిచుకుంటున్నారు. తొమ్మిది నెలలు గడిచిపోతున్న తల్లిదండ్రులు ఎందుకబ్బా ఈ అబ్బాయి మా ఇంటి చుట్టూ తిరుగుతుండు అని అనుమానం పడ్డారు. అమ్మాయి తల్లి ఎవరు మమ్మీ వాళ్ళు అని అడిగితే నాకు తెలియదు అని చెప్పింది. అలాగే మరుసటి రోజు కూడా వచ్చాడు. మళ్లీ ఎవరు మమ్మీ అని అడిగితే ఏమో మమ్మీ నేను ఎక్కడ వెళ్తే అక్కడ వస్తుందని అమ్మాయి చెప్పగా గ్రామస్తులు వివరాలు అడగగా మేము ఇద్దరం ప్రేమిచుకుంటున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు గ్రామ పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిపించారు...




## పదేళ్ల పాలనలో అడుగడుగునా నిర్లక్ష్యం

### : మామిడి శ్యాంసుందర్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 :మరో ఉదయం**

జిల్లాను పదేళ్లుగా గత పాలకులు రాజకీయా లకు వాడుకొని నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ నేత, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆరోపించారు. 'పాలమూరు- న్యాయ యాత్ర' పేరుతో ఆయన మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభం సందర్భంగా సిడబ్ల్యుసి కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ జిల్లా బిడ్డ, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఘన విజయం సాధించామని చెప్పారు. రైతాంగం, యువత, మహిళలు, ఉద్యోగులు అందరికీ మేలు జరిగేలా అభివృద్ధి చేసుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ పాలమూరు న్యాయ యాత్ర ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపడ తామని వెల్లడించారు. సంగంబండ రిజర్వా యర్ నిర్వాసితులకు పరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యువ నాయకుడు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లంచం ఇవ్వండి.. అడవిని ఆక్రమించండి

వైయస్సార్ నగర్ లో పేదల ఇల్లు కూల్చిన ఫారెస్ట్ అధికారులు

లంచం ఇచ్చిన వాళ్ల వైపు కన్నెత్తి చూడని వైనం

కాకుల్ని కొట్టి గద్దలకు పెడుతున్న మణుగూరు

ఫారెస్ట్ అధికారులు : సామాజిక కార్యకర్త కర్నె రవి

**భద్రాద్రి జిల్లా బ్యూరో కర్నే బాబు జనవరి : 31 మరో ఉదయం**

మాకు లంచం ఇస్తే ఎవరైనా సరే పక్కాగా ఫారెస్ట్ ను ఆక్రమించుకోవచ్చు. అయిన వాళ్లకు ఓ లెక్క, కానీ వాళ్లకు దెబ్బలు పక్కా అన్నట్లుగా మణుగూరు ఫారెస్ట్ అధికారులు వింత పోకడలు అనుసరిస్తున్నారని మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మణుగూరు మండలం కూనవరం పంచాయతీ పరిధిలోని వైయస్సార్ నగర్ లో గత 25 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదవాళ్ల ఇండ్లను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బోడ రవి కూల్చుతుండగా, అడ్డుపడిన బాధితులపై జెసిబి ని నడిపించి వారిని తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అక్కడే ఎందరో బడా బాబులు నివాసం ఉంటున్నప్పటికీ వారి ఇల్లు కూల్చకుండా, కేవలం పేదవాళ్ల ఇల్లు మాత్రమే కూల్చడంలో ఎందుకు శ్రద్ధ తీసుకుంటున్నారో అర్థమవుతుందన్నారు. లంచం ఇచ్చిన వారికి అడవిని దారా దత్తం చేస్తూ, పేదవాళ్లను మాత్రం హింసిస్తున్నారని. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు.



## గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కమ్మదనంలో ప్రాథమిక ఆరోగ్య, తపాలా కేంద్రాలు ప్రారంభం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : గ్రామ అభివృద్ధిలో ఆర్థిక పరిపుష్టి గల దాతలు స్వచ్ఛంద ప్రజా సేవ కోసం ముందుకు రావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు తపాలా కేంద్రాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గ్రామ సర్పంచి నర్సింలు, ఎంపీటీసీ అరుణ, ఎంపీపీ ఇద్రిస్, జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, ఆసుపత్రి నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందించిన దాత కేకే కృష్ణ సమక్షంలో ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. గ్రామంలో సామాజిక సేవలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తపాల భవనాన్ని నిర్మించి గ్రామ ప్రజల సేవల కోసం వనరులు కల్పించడం మంచి విషయమని దాత కేకే కృష్ణను అభినందించారు. సమాజంలో పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చేయూతను అందించినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ గ్రామ సర్పంచి నర్సింలు దాత కేకే కృష్ణ వార్డు సభ్యులు కిరణ్ కుమార్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# ముగిసిన సర్పంచ్ పదవీ కాలం






## నేటి నుంచి పంచాయతీలో ప్రత్యేక పాలన!

**షాబాద్ 41 గ్రామపంచాయతీ లు అధికారుల నియామకం.. నేడో రేపో ఆదేశాలు సెలవుల్లో ఉన్న సిబ్బంది అందరూ తక్షణమే విధులకు హాజరవ్వాలిజడ్పీ సీఈవోలు, డీపీవోలకు సంకేతాలిచ్చిన రాష్ట్ర ఉన్నతాధికారిపెండింగ్ బిల్లులపై సర్పంచుల్లో ఆందోళన**

**షాబాద్,మరో ఉదయం న్యూస్ :**

గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభంకానుంది. సర్పంచుల పదవీ కాలం ఫిబ్రవరి 1న ముగివయనుండడంతో... ఇకపై పాలనా బాధ్యతలను అధికారులు చేపట్టనున్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యపడని కారణంగా.. 41 గ్రామపంచాయతీలో నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రతిపాదించిన ప్రత్యేకాధికారుల జాబితాను పరితశీలించి.. నేడో, రేపో అధికారిక ఆదేశాలు జారీచేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానేరాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారి ఆదివారం జిల్లా పరిషత్ సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులకు సూచించినట్లు సమాచారం.ఇప్పటికే సిద్ధం చేసిన జాబితా ప్రకారం పంచాయతీల వారీగా నియామకం, నిబంధనలకు తగినవిధంగా లేనివారి స్థానంలో మరొకరిని నియమించండం వంటి వాటిపై చర్చించినట్లు తెలిసింది. ప్రత్యేకాధికారులంతా మండల స్థాయివారే. బాధ్యతలు చేపట్టిన వెంటనే... అన్ని ఫైళ్లను వీరు స్వాధీనం చేసుకోనున్నారు. మరోవైపుప్రత్యేక పాలన సమయంలో జిల్లా అధికారులుఅప్రమత్తంగా వ్యవహరించాలని, ఆదేశాలువచ్చాక... సంబంధిత అధికారులు గ్రామాల పర్యవేక్షణపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టేలా చర్యలుతీసుకోవాలని డీపీవోలు, సీఈవోలను రాష్ట్ర ఉన్నతాధికారి ఆదేశించినట్లు సమాచారం. కాగా,ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆయా శాఖల అధికారుల్లో ఎవరైనా దీర్ఘకాలిక సెలవులో ఉంటే..వెంటనే విధుల్లోకి రావాలని కోరుతున్నారు.

ఈ మేరకు జిల్లాల వారీగామిగతా

ప్రత్యేకాధికారులు వీరే.. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఉప తపంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు, గ్రామీణనీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఇంజనీర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, మండల విద్యాధికారులు,వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యానవన శాఖ అధికారరులు, ఆరోగ్యశాఖ సూపర్ వైజర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు,సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు,వ్యవసాయ విస్తరణ అధికారులు, టైపిస్టులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్ టీచర్లనుప్రత్యేకాధికారులుగా నియమించే ప్రక్రియలోఉన్నారు. కొన్ని మండలాలు చిన్నవి కావడంతో..పంచాయతీల సంఖ్యను బట్టి ఇతర శాఖల అధికారులసేవలను వినియోగించుకోనున్నారు. కాగా,తమ పదవీకాలం ముగుస్తుండటం, ప్రత్యేకాధికారుల పాలన రానుండడంతో సర్పంచుల్లో ఆందోళన నెలకొంది. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకోసం అప్పులు చేశామని, రూ.లక్షల్లో బిల్లులుఅందాల్సి ఉందని పలువురు చెబుతున్నారు. గతప్రభుత్వహయాంలో.. చాలామందికి రూ.3లక్షల నుంచి రూ.20 లక్షల వరకు బిల్లులు పేరుకుపోయాయని వాపోతున్నారు.సర్పంచులు...షాబాద్ సర్పంచ్ సబ్రమన్యేశ్వరిలి కి మొత్తం 55 లక్షలు రావాలి లిసంకేపల్లి గూడ సర్పంచ్ దర్శన్‌లికు ఎం బి నిధులు 15 లక్షలు, ట్రాక్టర్ ఇంజన్ రిపేర్ కు 4,50,000 రావలి.లితిమ్మారెడ్డి గూడ సర్పంచ్ శకుంతలలి కి స్మశాన వాటిక 2 లక్షలు,సీసీ రోడ్డు 30 లక్షలు, ఓపెన్ డ్రైనేజీ10 లక్షలు, డ్వాక్రా భవనం 5 లక్షలుమొత్తం 47 లక్షలు రావాలి.లిమల్లారెడ్డి గూడ సర్పంచ్ జంగయ్యలి కు డ్రైనేజీ 5 లక్షలు, ట్రాక్టర్ డీజిల్ 70,000, నర్సరీ మెటీరియల్ 20,000, నర్సరీ మోటర్ ?12,000 మొత్తం 6,02000 రావాలి.లికురువ గూడ సర్పంచ్ సంధ్యలి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 25 లక్షలు, సిసి రోడ్ 15 లక్షలు, వీధిలైట్లు 20,000,ఎన్ ఆర్ జీ ఎస్ 20 లక్షలు మొత్తం 60,20, 000 రావాలి.ఈ ఐదు గ్రామ పంచాయితీ లకు 1,87,72,000 ఇంత మొత్తం లో నిధులు రావాల్సి ఉంది,లి మిగత 36 గ్రామ పంచాయితీ లకు ఎంత మొత్తం లో రావాల్సి వుంటుందో.



## 2024 జనవరి నెలలో 82 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా జీఎం దుర్గం. రామచందర్

**భద్రాద్రి జిల్లా బ్యూరో కర్నే బాబు జనవరి :31 మరో ఉదయం**

బుధవారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో జరిగిన ప్రెస్ మీట్ లో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ. జ న వ రి నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల 18 వేల100 టన్నులకు గాను 9 లక్షల 13 వేల 577 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడమైనది. జనవరి నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి 82 శాతం. అలాగే 01 ఏప్రిల్, 2023 నుండి 31 జనవరి, 2024 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 97 లక్షల 53 వేల 600 టన్నుల లక్ష్యానికి గాను 110 లక్షల 54 వేల 948 టన్నులు సాధించడం జరిగింది అనగా 113 శాతం సాధించడం జరిగింది. జనవరి నెలలో మణుగూరు ఏరియా 9 లక్షల 14 వేల 654 టన్నులను రవాణా చేయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్,2023 నుండి 31 జనవరి,2024 వరకు ప్రోగ్రెస్సివ్ గా 110 లక్షల 54 వేల 942 టన్నులు రవాణా చేయడం జరిగింది. జనవరి నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 15 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 104 % తో 15 లక్షల 64 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. అలాగే 01 ఏప్రిల్,2023 నుండి 31 జనవరి, 2024 వరకు ప్రోగ్రెస్సివ్ గా 141 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 114 లక్షల 34 వేల క్యూబిక్ మీటర్లు అనగా 81 % ఓబిర వెలికి తీయడం జరిగింది. %అఅజుశ్రీఅన్ఘ్అశీఅ/సమ్ఘ్ప్త్ర% అయిన ఉద్యోగులకు ఈ క్రింది విధంగా చెల్లింపులు జనవర్, 2024 మాసములో జరిగినవి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏజీఎం( సివిల్) డి. వెంకటేశ్వర్లు , ఏరియా ఇంజినీర్ ఎం. నర్సీ రెడ్డి, ఏరియా రక్షణ అధికారీ జే. వెంకట రమణ , డిజిఎం(ఐఈడీ) కే .వెంకట్ రావు , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్, డివై. సిఎంఓ మేరీ కుమారి , డిజిఎం(ఫైనాన్స్) ఎం. అనురాధా ,పర్యావరణ అధికారి జే . శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , ఏరియా సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్ ,సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ , తదితరులు పాల్గొన్నారు




## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**గంట్లవెళ్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ సర్పంచ్ యాదమ్మ యాదయ్య దంపతుల ఆద్వర్యంలో కార్యక్రమం హాజరైన శ్యామ్ సుందర్ రెడ్డి, జడ్పీటిసి పి. వెంకట్ రాంరెడ్డి, ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి తదితర నేతలు**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామాల్లో ప్రతిష్టించడం ఒక గొప్ప సందేశమని అయితే విగ్రహాలు పెట్టినంతమాత్రాన సరిపోదని ఆయన ఆశయాలను నిరంతరంగా కొనసాగించాల్సిన అవసరం ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ యాదమ్మ యాదయ్య దంపతులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల జడ్పిటిసి పి. వెంకట్రామిరెడ్డి, గ్రామ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి తదితర పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాల అడుగుజాడలలో నడవాలంటే ఈ విగ్రహాలు చూసినప్పుడల్లా ఆశయాలు అందరికి గుర్తుకురావాలని అన్నారు. విగ్రహాలు పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదని కచ్చితంగా వారి ఆశయాలను పాటించిన నాడే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. సమాజం కోసం జాతి కోసం సమానత కోసం పాటుపడ్డ వారిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగమే నేడు దేశానికి దిక్సూచి అయిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కూడా సమాన న్యాయం గ్రామాలకు దక్కుతుందని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన సర్పంచ్ యాదమ్మ యాదయ్య దంపతులకు ఎమ్మెల్యే శంకర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిటిసి భార్గవ కుమార్ రెడ్డి, సిపిఐ నేత శ్రీను నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నేత బాదేపల్లి సిద్ధార్థ, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుంది : పామెన భీమ్ భరత్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 31:**

చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట మండలం కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మా రెడ్డి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ .ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను ఉద్దేశించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని , కార్యకర్తలు, సీనియర్ నాయకులు ప్రతి గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల గుర్చి తెలియజేసి అర్హులు అయిన వారికి పథకాలు అందజేయాలని , వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ తో గెలిపివ్వాలని లని ,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నవాబూపెట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య , బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి , రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి మరియు మండల అన్ని గ్రామాల సర్పంచులు , ఎంపిటీసీ, జెడ్పీటీసీ, మాజీ సర్పంచులు , పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు. భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## స్టాఫ్ నర్సు ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మొండి చెయ్యి

**2016 అర్ పిడి చట్టానికి భిన్నంగా ఉద్యోగ నియామకాలు**

**సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసిన వికలాంగ అభర్థులకు**

**వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలనీ డిమాండ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 31 :-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామకల్లో వికలాంగులకు మొండి చెయ్యి చూపిందని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఆరోపించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ అస్పత్రులు, గురుకుల విద్యాలయాలు, వివిధ ప్రభుత్వ సంస్థల్లో 7094 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ కోసం వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. అర్హత కలిగిన అనేక మంది వికలాంగులు కూడా పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించినారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న స్టాఫ్ నర్సు పోస్టుల్లో వికలాంగులతో భర్తీ చేయడం లేదు.ప్రభుత్వం భర్తీ చేస్తున్న 7094 పోస్టుల్లో 4శాతంప్రకారం 283 పోస్టులు వికలాంగులతో భర్తీ చేయాలి. కానీ 138 పోస్టులు శారీరక వికలాంగులు లేరనే కారణంతో భర్తీ చేయడం లేదని ప్రభుత్వం ప్రకటించడం అంటే వికలాంగులను మోసం చేయడం తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం అనేక మంది అభర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన చేసింది.ప్రభుత్వం విడుదల చేసిన ఫైనల్ లిస్టో పేర్లు వచ్చినప్పటికి నేడు ఎల్ బి స్టేడియంలో సకలాంగులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తూ వికలాంగులకు మాత్రం మొండి చెయ్యి చూపిందన్నారు.సర్టిఫికెట్ పరిశీలన చేసిన వికలాంగుల అభర్థులకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది.వికలాంగుల కోటాలో అర్హత సాధించిన అభర్థుల వైకల్య ధ్రువీకరణ పత్రాలను పరిశీలన వెంటనే పూర్తి చేసి వికలాంగుల అభర్థులకు నియామక పత్రాలు ఇవ్వాలి.ప్రభుత్వం వెంటనే వికలాంగులకు 4శాతం రిజర్వేషన్ స్టాఫ్ నర్సు ఉద్యోగ నియామకాల్లో భర్తీ చేసి చిత్త శుద్ధి నిరూపించుకోవాలి.డిసెంబర్ 7న ముఖ్యమంత్రి వికలాంగురాలికి ఉద్యోగం ఇస్తూ మొదటి సంతకం చేశామని గొప్పగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం స్టాఫ్ నర్సు ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు 4శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయలేదో ప్రకటించాలి.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్టాఫ్ నర్సు ఉద్యోగ నియామకాల్లో అర్హత సాధించిన వికలాంగులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని ఎన్పి ఆర్డి డిమాండ్ చేస్తుంది.

## గద్దర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 31 :**

ప్రజా గాయకుడు గద్దర్ జయంతి రవీంద్రభారతిలో అధికారికంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం . ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కుల, మత ప్రాంతాలకు అతీతుడైన విశ్వ మానవుడు గద్దర్ తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మనందరి అదృష్టం.గద్దర్ ఆలోచనలు, భావజాలాన్ని, రచనలు, పుస్తకాలను, పాటలను అన్నింటిని బతికిస్తాం..ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గద్దర్ ఆలోచనలను సంపూర్ణంగా అమలు చేస్తుంది.గద్దర్ కోరుకున్నట్టుగా సమ సమాజ స్థాపన కోసం ఇందిరమ్మ రాజ్యం ముందుకు నడుస్తుంది.ప్రపంచం తో పోటీ పడే విధంగా ప్రగతిశీల భావాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తాం.గద్దర్ అన్న ఆలోచనలు పాటలను నాడు నిషేధించిన చోటనే గద్దర్ అన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం అనేది ఆషామాషీ కాదు.గద్దర్ అన్న ఆలోచనలు ముందుకు తీసుకుపోవడానికి కలిసిపోదాం కలిసి నడుద్దాం గద్దర్ అన్న కోరుకున్న సామాజిక తెలంగాణ ప్రగతి శీల రాష్ట్రాన్ని నిర్మిద్దాం.బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడటమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం.భూస్వాముల నుంచి భూములు తీసుకొని గత ప్రభుత్వాలు పేదలకు పంచితే ఆ భూములను తిరిగి భూస్వాములకు అప్పగించేందుకు గత ప్రభుత్వం తీసుకొచ్చినదే ధరణి.భూమి కొరకు ప్రజలు చేసిన అనేక ఉద్యమాల ద్వారా వచ్చిన చట్టాలతో ఇచ్చిన భూములను గుంజుకున్న బాధితులకు న్యాయం చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం.ధరణి పేరిట అన్యాయంగా పేదల నుంచి గుంజుకున్న భూములను సరిచేయాలని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి అనే భూతాన్ని పక్కన పెట్టేందుకు ప్రక్షాళన మొదలు పెట్టింది. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బందీగా మారడంతో ప్రజల ఆకాంక్షలు నెరవేరక పోగా మాట్లాడే హక్కును సైతం హరించిన గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల కోసం తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తేవాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన నా పాదయాత్రకు పీపుల్స్ మార్చ్ అని పేరు పెట్టింది గద్దర్.ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నేను చేసిన పాదయాత్రలో అడవి బిడ్డలను, అణగారిన వర్గాలను, అసమానతలు ఎదుర్కొన్న ప్రజలను తన ఆట మాట పాట ద్వారా భాగస్వామ్యం చేశారు. నేను సైతం ఇందిరమ్మ రాజ్యం కోసం అని నాతో పాదయాత్ర చేసిన గద్దర్ అన్న తో నాకు విడదీయని అనుబంధం ఉంది.చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చానని గొప్పలు చెప్పుకున్న ఆ నాయకుడి కంటే ముందే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర చేసి ప్రజలను కదిలించిన మహా నాయకుడు గద్దర్.పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అనే పాటతో సమాజాన్ని గద్దర్ అన్న కదిలించి తెలంగాణ పోరాటం నడిపిస్తే ఆ పోరాటం తనదేనని గొప్పలు చెప్పుకున్న పెద్ద మనిషి కెసిఆర్.సకల సమస్యలకు పరిష్కారం తెలంగాణ రాష్ట్రమే అని తన ఆట పాట మాట ద్వారా ప్రజలను జాగృతం చేసి పోరాటాలు నడిపించి రాష్ట్ర సాధనలో కీలక



భూమిక పోషించిన గద్దర్ అన్నకు ప్రగతి భవన్లో కి రాకుండా మూడు గంటలపాటు గేటు ముందు నిల్చోబెట్టి అవమానించిన కేసీఆర్గద్దర్ అన్నను అవమానించిన ప్రగతి భవన్ గేట్లు బద్దలు కొట్టింది ఇందిరమ్మ రాజ్యం.ప్రగతి భవన్ ను ప్రజల కోసం అంకితం చేసి ప్రజా భవన్ గా మార్చాం అని డిప్యూటీ సీఎం అన్నారు.


మరో ఉదయం

# సినిమా వార్తలు

## గేమ్‌ఛేంజర్ విడుదలపై అస్పష్టత
## చెర్రీ అభిమానుల్ల నిరాశ

రామ్ చరణ్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'సినిమాపై అభిమానులలో భారీగా అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో మొదలైనా, రిలీజ్ విషయంలో ఇంకా ఓ క్లారిటీ రావడం లేదు. ఈ మూవీ ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా? అని మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, వారి ఆశలు ఇప్పట్లో నెరవేరేలా కనిపించడం లేదు.

కొద్ది వారాల క్రితం 'సలార్' సినిమా చూసేందుకు వచ్చిన నిర్మాత దిల్ రాజు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ డేట్ లాక్ చేసినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 2024లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. వినాయక చవితి కానుగా విడుదల చేస్తామని ప్రకటించారు. అయితే, తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా ఆ డేట్ కు విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఓజిసినిమా సెప్టెంబర్ 27న విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో 'గేమ్ ఛేంజర్' విడుదల వాయిదా పడే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దసరా కానుకగా ఈ సినిమాను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ పై వారి నుంచి ఓ ప్రకటన వచ్చే అవకాశం ఉంది.




## ఇళయరాజాకు మోహన్‌బాబు పరామర్శ

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కుమార్తె, గాయని భవతరణి (47) ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. భవతరణి మృతి పట్ల సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, ఇళయరాజా అభిమానులు ఆమెకు సంతాపం ప్రకటించారు. ఇక కూతురు పోయిందన్న బాధలో ఉన్న ఇళయరాజాను సినీ ప్రముఖులు కలిసి ఓదార్చుతున్నారు. తాజాగా టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు కూడా సతీసమేతంగా వెళ్లి ఇళయరాజాను పరామర్శించి ధైర్యం చెప్పారు. భవతారణి ఇక లేదు అనే వార్త వినగానే నా హృదయం ముక్కలైంది. కుమార్తె మరణంతో విషాదంలో మునిగిపోయిన ఇళయరాజాకు అతని కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ విషాద పరిస్థితులను తట్టుకునే శక్తిని ఇళయరాజాకు అతని కుటుంబానికి ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అంటూ మోహన్ బాబు రాసుకోచ్చాడు.





## రొమాంటిక్ కామెడీ సీరిస్‌గా మిస్ పర్ఫెక్ట్

బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ నటించిన వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ హీరోయిన్ గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీ రోల్ చేసింది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో నేను రోహిత్ అనే క్యారెక్టర్‌లో అభిజిత్ నటిస్తున్నాడు. చాలా లేజీ పర్సన్ గా కనిపిస్తా. జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బు కోసం ఉద్యోగం చేస్తుంటాడు గానీ అదీ సీరియస్ గా తీసుకోడు. రోహిత్ కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయడం. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడు. నా రియల్ లైఫ్ లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్ ను చాలామందిని చూశాను. నా ఫ్రెండ్స్ కూడా అలాంటి వాళ్లు ఉన్నారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక, బయటకు వచ్చి బిజినెస్ తో రిస్క్ చేయలేక ఆ సంఘర్షణలో ఉండిపోతారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకుంటే అది 30-35 ఇయర్స్ లోనే చేయాలి. 40 దాటిన తర్వాత మీరు రిస్క్ చేయాలన్నా చేయలేరు. అప్పుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయి. 'మిస్ పర్ఫెక్ట్' అనేది రొమాంటిక్ కామెడీ సిరీస్. ఏదైనా కథ విన్నప్పుడు నేను చేయగలనా, నాకు సెట్ అవుతుందా అనేది ఆలోచిస్తా. మనకు నచ్చనివి చేసి రిలీజ్ చేయడం ఈజీ. కానీ ఆడియెన్స్ కు నచ్చదు.

వాళ్లు ఏదో చేసేస్తే చూసే ట్రెండ్ ఇప్పుడు లేదు. మనకు సెట్ అయ్యే మూవీ, క్యారెక్టర్ చేస్తేనే ఆదరిస్తున్నారు. బయటి వాళ్లకు నేను బాగా సెలెక్టివ్ అనుకున్నా సరే వచ్చిన అవకాశాలన్నీ ఒప్పుకోవడం లేదు. ఫిలింమేకర్స్ గా, యాక్టర్స్ గా మేము ముందు ఆ కథను పూర్తిగా నమ్మాలి. కన్విక్షన్ తో రూపొందించాలి. బ్యాడ్ కంటెంట్ ను ఆడియెన్స్ ఇష్టపడే పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం లేదు. ఈ వెబ్ సిరీస్ మంచి రోమ్ కామ్, అయితే ఇందులో ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఒక అపార్ట్ మెంట్ లో కొన్ని క్యారెక్టర్స్ మధ్య జరుగుతుంది. క్యారెక్టర్స్ మధ్య నవ్వించే డైలాగ్స్ ఉంటాయి. ప్లెజంట్ గా ఎంటర్ టైనింగ్ గా ఎపిసోడ్స్ వెళ్తుంటాయి. లావణ్య త్రిపాఠీ నటన అంటే నాకు ఇష్టం. తను మంచి కోస్టార్. ఆమెతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉండేది. మా మధ్య చాలా ఫన్నీ సీన్స్ ఉంటాయి. ఈ సీన్స్ చేసే క్రమంలో మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. నేను, తను దాదాపు ఒకే టైమ్ లో కెరీర్ స్టార్ట్ చేశాం. అయితే లావణ్య నాకంటే ఎక్కువ సినిమాల్లో నటించింది. నేను ఈ సిరీస్ చేయడం మా ఇంట్లో వాళ్లకు కూడా హ్యాపీనెస్ ఇచ్చింది. లావణ్య యాక్టింగ్ ను మా ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఇష్టపడతారని అన్నాడు.




## శ్రీవారిని దర్శించుకున్న ధనుష్

కలియుగ దైవం తిరుమల శ్రీవారిని ప్రముఖ కోలీవుడ్ నటుడు ధనుష్ దర్శించుకున్నారు. వీఐపీ నైవేద్య విరామ సమయంలో ధనుష్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ ఆలయ అధికారులు ధనుష్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక ధనుష్ నటించిన తాజా చిత్రం కెప్టెన్ మిల్లర్. ఈ సినిమా సంక్రాంతి కానుకగా తమిళంలో విడుదలై మంచి విజయం అందుకుంది. ఇక తెలుగులో రిపబ్లిక్ డే కానుకగా ఈ సినిమా విడుదల కాగా ఇక్కడ కూడా పాజిటివ్ టాక్‌తో మంచి వసూళ్లు రాబడుతుంది.

## ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్'

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతుంది. అయితే ఈసారి థియేటర్‌లో కాదు నేరుగా ఓటీటీలో. భూమి ప్రధానపాత్రలో నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్' ఈ సినిమాకు పులకిత్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బాద్‌షా సొంత బ్యానర్ రెడ్ చిల్లీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై షారుక్‌ఖాన్, గౌరీఖాన్‌లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 9 నుంచి ప్రీమియర్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. వసతి గృహాల్లో ఉండే అనాథ అమ్మాయిలు అత్యాచారానికి గురవుతుండగా.. ఈ మాఫియాను అక్కడున్న ఒక లోకల్ రౌడీ నడిపిస్తుంటాడు. అయితే ఈ మాఫియాను బయటపెట్టే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ వైశాలి (భూమి) పాత్రలో ఇందులో కనిపించనుంది. ఇక బాలికలు, మహిళలపై జరుగుతున్న నేరాలను వైశాలి ఎలా గుర్తించింది? ఆధారాలతో సహా వాటిని ఎలా బయటపెట్టింది. ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సవాళ్లు ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. పుల్కిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ మిశ్రా, ఆదిత్య శ్రీవాస్తవ, సాయి తమ్‌హంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## ఖుదా-గవా కోసం నానా తంటాలు
### బిగి బితో నటించడానికి ఒప్పుకోని శ్రీదేవి

బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్‌తో కలిసి పనిచేయడానికి హీరోయిన్స్ అంతా ఆసక్తి చూపించేవారు. కానీ ఒకానొక సందర్భంలో శ్రీదేవి మాత్రం అమితాబ్‌తో నటించడానికి ఇష్టపడలేదట. ఆ సమయంలో శ్రీదేవిని ఒప్పించడానికి అమితాబ్ చేసిన పని గురించి ఇప్పటికీ బాలీవుడ్ ప్రేక్షకులు మాట్లాడుకుంటారు. అమితాబ్ బచ్చన్, శ్రీదేవి కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రమే 'ఖుదా గవా'. ఇద్దరి కెరీర్‌లో ఇదొక బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలిచింది. 'ఖుదా గవా' కంటే ముందు కూడా శ్రీదేవి, అమితాబ్‌లకు హిట్లు ఉన్నాయి. వీరిద్దరూ ఆ సమయంలో తమ కెరీర్‌లోని పీక్ స్టేజ్‌లో ఉన్నారు. కానీ 'ఖుదా గవా'లో నటించడానికి ముందుగా శ్రీదేవి అంగీకరించలేదట. శ్రీదేవి సినీ కెరీర్ గురించి, తన పర్సనల్ లైఫ్ గురించి సత్యర్థ్ నాయక్ అనే రైటర్ ఒక పుస్తకాన్ని రాశారు. అదే 'శ్రీదేవి – ది ఎటర్నల్ స్క్రీన్ గాడెస్'. ఈ పుస్తకంలో 'ఖుదా గవా' సినిమా

సమయంలో జరిగిన ఆసక్తికర విషయాన్ని కొరియోగ్రాఫర్ సరోజ్ ఖాన్ రివీల్ చేసిన విషయాన్ని రాశారు. తనతో సినిమాలో నటించడానికి శ్రీదేవి సిద్ధంగా లేనందుకు తనను ఒప్పించడం కోసం ఒక ట్రక్ నిండా పువ్వులను పంపించారట అమితాబ్ బచ్చన్. ఆ ట్రక్‌పై 'శ్రీదేవిని పువ్వులతో పూజిస్తున్నాను' అని రాశారట. ఇది చూసి సెట్‌లో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారని సరోజ్ ఖాన్ గుర్తుచేసుకున్నారు. అప్పటికీ కూడా అమితాబ్‌తో కలిసి పనిచేయడానికి శ్రీదేవి ఒప్పుకోలేదట. 'ఖుదా గవా'లో తన పాత్రకు అంతగా ప్రాధాన్యత లేదని శ్రీదేవి ఫీల్ అయ్యారట. తర్వాత అమితాబ్ బచ్చన్‌తో నటించడానికి శ్రీదేవి ఒక కండీషన్ పెట్టారట. తన భార్య లేదా కూతురి పాత్ర అయితేనే అమితాబ్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంటానని శ్రీదేవి చెప్పారట. అలా 'ఖుదా గవా' సినిమా చుట్టూ ఎన్నో ఆసక్తికర కథనాలు ఉన్నట్టు సత్యర్థ్ నాయక్.. తన పుస్తకంలో చెప్పుకొచ్చారు. 1992లో ఈ సినిమా షూటింగ్ అఫ్ఘానిస్తాన్‌లో జరిగింది. అప్పట్లో ఆ దేశానికి ప్రెసిడెంట్‌గా ఉన్న మహమ్మద్ నజీబుల్లా.. 18 రోజులు షూటింగ్‌కు సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. బచ్చన్ ఫ్యామిలీకి ఈ సెక్యూరిటీ చాలా అవసరమని ఆయన భావించారట. అన్ని ఇబ్బందుల మధ్య షూటింగ్ జరుపుకొని, 1992లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఖుదా గవా' బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. దీంతో శ్రీదేవి, అమితాబ్ బచ్చన్ జంటకు కూడా మంచి మార్కులు పడ్డాయి. అందుకే వీరిద్దరిని కలిసి క్యాస్ట్ చేయడం కోసం మేకర్స్ క్యూ కట్టారు. కానీ అందులో కొన్ని సినిమాలకు మాత్రమే శ్రీదేవి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం.

Edited,printed,published and Owned by sredharPrinted at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No.